జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్



## బౌద్ధ ధమ్మ పరిషత్ పోస్టర్ ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఇచ్చోడ, మార్చి 9 (ప్రజా జ్యోతి)**
ఈనెల 16వ తేదీన ఇచ్చొడ మండల కేంద్రంలో జరిగే ద్వితీ యబౌద్ధ ధమ్మ పరిషత్ కార్య క్రమ పోస్టర్ ను సోమ వారం నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కార్యక్రమ నిర్వాహకులు ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ ని ఆ హ్వానించా రు. ఈ కార్యక్రమం లో దాభ (కె) ఉప సర్పంచ్ గణేష్, మాజీ ఎంపీటీసీ రమే ష్ నర్వడే, అడ్వాకేట్ ధమ్మ పాల్ తదితరులు ఉన్నారు.



## తెలంగాణ యువత ప్రతిభకు ఆర్థిక బలం

- సింగరేణి నుంచి కోట్లాది సహాయం
- సివిల్స్ విజయాలకు బాటలు వేసిన "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం"
- సింగరేణి నుంచి అదనపు ఆర్థిక ప్రోత్సాహం
- సివిల్స్‌లో తెలంగాణ యువత రాణించాలి

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో తెలంగాణ యువత ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలు సాధిస్తున్నారు. ఇటీవల ప్రకటించిన సివిల్ సర్వీసెస్–2024 ఫలితాల్లో రాష్ట్రానికి చెందిన అభ్యర్థులు మెరుగైన ర్యాంకులు సాధించడం రాష్ట్రానికి గర్వకారణంగా మారింది. ఈ విజయాల వెనుక రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం" పథకం కీలక పాత్ర పోషిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు



03




మంచిర్యాల, 9,మార్చి (ప్రజా జ్యోతి )

## రైల్వే స్టేషన్ లో ఆటో స్టాండ్ కొరకు వినతి

**ఆదిలాబాద్ టౌన్, మార్చి 9, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ లో ఆటో కార్మికులకు ఆటో స్టాండ్ కొరకు స్థలాన్ని కేటాయించా లని రైల్వే సిఐ ని కలిసి వినతి పత్రం సమర్పించారు.తెలంగా ణ ప్రగతిశీల ఆటో వర్కర్స్ యూనియన్, టి యుసిఐ ఆ దిలాబాద్ జిల్లా అధ్యక్షులు జె. దళిత్, రైల్వే శాఖ సిఐ ని శాలువాతో సన్మానించిన అ నంతరం ఆయన కి రైల్వేస్టేష న్ లో ఆటో కార్మికులకు ఆటో స్టాండ్ కొరకు స్థలాన్ని కేటా యించాలని కోరారు.దీంతో ఆయన సానుకూలంగా మా ట్లాడి 25 ఆటోల కు రైల్వే స్టేషన్ లో పెట్టడానికి అనుమతి ఇచ్చారు. అనంతరం సిఐ ఆధ్వర్యం లో 25 ఆటోలకు స్టిక్కర్స్ అతికించారు. ఈ కార్యక్రమంలో బి.శంకర్, ఎస్ కె ఖదీర్, రఫీఖ్, హుస్సేన్, మాసోడ్, నాదీమ్, అవినాష్, జావీద్ నాదీమ్ తదితరులు పాల్గొన్నారు.






## ముడుపు భూమరెడ్డి పెద్దకర్మ కి హాజరైన బోథ్ ఎమ్మెల్యే

**తలమడుగు, మార్చి 9, (ప్రజా జ్యోతి):** ముడుపు భూమరెడ్డి నుంచి బరంపూర్ భూమరెడ్డిగా పెరు పొందిన గొప్ప వ్యక్తి భూమారె డ్డి అని, ఆయన గ్రామానికి, స మాజానికి చేసిన సేవలు మ రువలేనివని బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాదవ్ అన్నారు తలమ డుగు మండలంలోని బరం పూర్ గ్రామానికి చెందిన బీ ఆ ర్ఎస్ నాయకులు ముడుపు కేదారేశ్వర్ రెడ్డి తండ్రి బరం పూర్ జన బాంధవులు, ప్రకృ తి ప్రేమికులు ముడుపు భూ మ రెడ్డి పెద్దకర్మ వారి స్వగ్రా మంలో నిర్వహించగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించా రు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మా ట్లాడుతూ బరంపూర్ గ్రామ పెద్ద దిక్కు లేకపోవడంతో ఆయన అంతక్రియలకు బరం పూర్ రహదారులన్నీ వాహ నాలతో, జనాలతో నిండిపో యిందన్నారు. క్రీ.శే. ముడుపు భూమరెడ్డి కుమారులు సైతం భూమరెడ్డి బాటలో ఎల్లప్పు డూ ప్రజల్లో సామాన్య వ్యక్తు లుగా జీవించడం గొప్ప విష యమన్నారు. 60 సంవత్స రాల నుండి బరంపూర్ గ్రామా న్ని ఏకగ్రీ వంగా సర్పంచ్ గానే కొనసాగించిన గొప్ప నాయకు డు భూమరెడ్డి అని అన్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సమాచార రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్**

**ఆసిఫాబాద్టౌన్ మార్చ్ 9 ప్రజా జ్యోతి :** సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్ అన్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు మోసాలు చేసి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారన్నారు. తమకు తెలియని అజ్ఞాత వ్యక్తులు ఫోన్ చేసి వివరాలు అడుగుతే ఎలాంటి వ్యక్తి గత వివరాలు, బ్యాంకు వివరాలు, ఆధార్ వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు చెప్పవద్దని ప్రజలకు సూచించారు. ఫోన్లకు వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని, ఫోన్ కు వచ్చే ఓటీపీ నెంబర్లు ఎవరికి చెప్పవద్దని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఏపికె ఫైల్స్ తో, ఎలక్ట్రిసిటీ బిల్ పేరుతో, బ్యాంకు అధికారులమంటూ మీ బ్యాంక్ అకౌంట్ కు లోన్ మంజూరు అయిందనీ, నీ ఫోన్ నెంబర్ కు బహుమతి గెలుపొందిందని ఆశలు చూపించి, బ్యాంకు యాప్ లతో, లింకులతో, వాట్సాప్ గ్రూప్ లలో ఫ్రెండ్స్ రిక్వెస్ట్ లతో, క్రెడిట్ కార్డుల పేరుతో, పోలీస్ అధికారుల ఫోటోలను ఫోన్ నెంబర్లకు లింక్ చేసి పోలీసు అధికారుల అంటూ ఫోన్ చేయడం, రుణమాఫీ కి సంబంధించి కాల్ చేసి వివరాలు అడగడం, మొబైల్ ఫోన్లలో పలు మోసాలకు సంబంధించిన యాప్ లు, పలు ఆన్లైన్ యాడ్స్ ద్వారా సైబర్ నేరగాళ్లు అకౌంట్లో నుండి డబ్బులు ఖాళీ చేస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు కొత్త పద్దతులతో సైబర్ నేరాలకు 'పాల్పడుతున్నారన్నారు. డిజిటల్ పేమెంట్ల విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలని సూచించారు. పిల్లలకు ఫోన్లు ఇచ్చినప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. సైబర్ మోసాలకు సంబంధించి ఎలాంటి అనుమానం వచ్చిన సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సంప్రదించాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంక్ అధికారుల సూచనలు పాటించాలన్నారు. ప్రజలు అవగాహన పెంచుకోవడం ద్వారానే సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయచ్చని అన్నారు.

# పార్లమెంట్లో సీనియర్ సిటిజన్ల సమస్యలు ప్రస్తావన

**ఎంపీకి ఎంపీ సంజయ్ రౌత్ కు కృతజ్ఞతలు తెలిపిన మంచిర్యాల వృద్ధులు**




**మంచిర్యాల, 9, మార్చి (ప్రజా జ్యోతి):** దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ సిటిజన్ల సమస్యలను పార్లమెంట్లో ప్రస్తావించిన ఎంపీ సంజయ్ రౌత్కు మంచిర్యాల జిల్లా డే కేర్ సెంటర్ సీనియర్ సిటిజన్లు, మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధుల సమస్యలను దేశ అత్యున్నత వేదిక అయిన పార్లమెంట్లో లేవనెత్తడం ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని వారు అభినందించారు. పార్లమెంట్లో మాట్లాడుతూ, ఎంపీ సంజయ్ రౌత్ దేశ అభివృద్ధికి ఎన్నో సంవత్సరాలు కష్టపడి సేవలందించిన సీనియర్ సిటిజన్లు వృద్ధాప్యంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అ న్నారు. 65 సంవత్సరాలు దాటిన తర్వాత వారికి సరైన వైద్య భద్రత, ఆర్థిక భరోసా లేకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ సిటిజన్లకు మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు పరిమితంగా ఉండడం, బ్యాంకులు లోన్లు ఇవ్వకపోవడం, ఉపాధి అవకాశాలు లేకపోవడం వంటి సమస్యల వల్ల వారు ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. అదేవిధంగా గతంలో రైలు, విమాన ప్రయాణాల్లో ఇచ్చిన రాయితీలు కూడా తగ్గిపోవడం వల్ల వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జీవితాంతం పన్నులు చెల్లించి దేశ అభివృద్ధికి తోడ్పడిన వృద్ధులకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎం పి సూచించారు. ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా డే కేర్ సెంటర్కు చెందిన సీనియర్ సిటిజన్లు, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎంపీ సంజయ్ రౌత్ పార్లమెంట్లో వృద్ధుల సమస్యలను ప్రస్తావించడం సంతోషకరమని తెలిపారు. దేశానికి, సింగరేణి సంస్థ కు సేవలందించిన సీనియర్ సిటిజన్ల సంక్షేమంపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని కోరారు. వృద్ధులకు తగిన పెన్షన్, అందుబాటులో వైద్య సేవలు, రవాణా రాయితీలు, సామాజిక భద్రత వంటి అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని ప్రత్యేక పథకాలు అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్ల సమస్యలపై సమగ్ర విధానం రూపొందించి వారికి ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పించాలని, వృద్ధుల గౌరవప్రద జీవనానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు.

# వంట గ్యాస్ ధరల పెంపు సామాన్య ప్రజలపై భారం: కొండు బానేష్



**మంచిర్యాల, 9,మార్చి (ప్రజా జ్యోతి):** వంట గ్యాస్ ధరలను చమురు మార్కెటింగ్ సంస్థలు భారీగా పెంచడం వల్ల సామాన్య ప్రజలపై తీవ్రమైన భారం పడుతుందని సీపీఐ కార్యదర్శి కొండు బానేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి తీసుకుంటున్న ఈ నిర్ణయం సరైనది కాదన్నారు. గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్పై 60, కమర్షియల్ సిలిండర్పై 115 పెంచడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన విమర్శించారు. ఈ పెంపుతో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర దాదాపు వెయ్యి రూపాయలకు చేరుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు పెరగడానికి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలకు ఇరాన్ మధ్య జరుగుతున్న ఉద్రిక్తతలను కారణంగా చూపడం సరికాదన్నారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గిన సందర్భాల్లో దేశంలో ధరలు తగ్గించిన ఉదాహరణలు చాలా అరుదుగా ఉన్నాయని తెలిపారు. త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరిగే అవకాశం ఉందనే సంకేతాలు వినిపి స్తున్నాయన్నారు. ధరలు ఇలా పెరుగుతూ పోతే సామాన్య ప్రజల జీవితం మరింత కష్టసాధ్యంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం కింద 500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం అర్హులైన అందరికీ ఆ పథకాన్ని అందించడంలో విఫలమైందన్నారు. ఇప్పటికైనా వెంటనే ఆ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, లేకపోతే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని కొండు బానేష్ హెచ్చరించారు.



# బంగారు పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ

**మంచిర్యాల, 9,మార్చి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ సాయి కుంట చెరువు కట్టపై బంగారు పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ దంపతులు మరియు గాయత్రితో, డివిజన్ పెద్ద మనుషులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల ఆధ్యాత్మిక భావాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖమ్మ ల దివ్య ఆశీస్సులతో జరిగింది. ఈ భూమి పూజ కార్యక్రమంలో డివిజన్ పెద్దమనుషులు, మహిళా సోదరిమణులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా

**పేరం అలేఖ్యకు "లెజెండరీ జాతీయ మహిళా పురస్కారం 2026"**



**మంచిర్యాల, 9,మార్చి ( ప్రజా జ్యోతి ):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శంకరం ఫౌండేషన్ అలాగే భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మహిళా లెజెండరీ జాతీయ పురస్కారం 2026ను మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది, బీసీ స్టేట్ మహిళా కన్వీనర్ పేరం అలేఖ్య అందుకున్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ మహానగరంలోని సుందరయ్య భవన్లో ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. రజని, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్, కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ (భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ ఛైర్మన్), శంకరం ఫౌండేషన్ అధ్యక్షురాలు యలవర్తి ధనలక్ష్మి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని పేరం అలేఖ్యకు అందజేశారు. ఈ సందర్భంగా న్యాయ, సాహిత్య, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న మహిళలను గుర్తించి సత్కరించడం ఆనందదాయకమని అతిథులు అన్నారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి కృషిని గౌరవించడం సమాజానికి ఆదర్శమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, మహిళా కవులు, పోలీస్, ప్రభుత్వ అధికారులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. మహిళా పురస్కార గ్రహీతలతో పాటు న్యాయవాది నటేశ్వర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని మహిళల సాధనలను అభినందించారు. మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత పేరం అలేఖ్య మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, ప్రతి విషయాన్ని ధైర్యంగా ఇకముందు కూడా అన్ని రంగాల్లో మహిళలు ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తనకు ఈ అవార్డు దక్కినందుకు సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు. తనకు వచ్చిన ఈ అవార్డు మహిళలు అందరికీ వచ్చిన అవార్డుగా తాను భావిస్తున్నానని అన్నారు.

# బీజేపీకి గుడ్‌బై బీఆర్ఎస్‌లో చేరిన మాటూరి జయరాజ్



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 9 ప్రజా జ్యోతి :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మాటూరి జయరాజ్ సోమవారం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆమె జయరాజ్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ఆయన సేవలు అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేసిందని ఆమె అన్నారు. ముఖ్యంగా సామాన్య ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని వివరించారు. మాటూరి జయరాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోవ లక్ష్మి నాయకత్వం, బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తనను ఆకర్షించాయని తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజలకు మరింత సేవ చేయడానికి తాను కృషి చేస్తానని చెప్పారు. ఉజిల్లా అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన జయరాజ్‌కు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి అహ్మద్, పార్టీ సీనియర్ నాయకులు నిసార్, దూడల అశోక్, కాసిం, బూసి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యువత ప్రతిభకు ఆర్థిక బలం



సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన అభ్యర్థులకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద అభ్యర్థులకు ప్రతి సంవత్సరం .55 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఈ సహాయంతో అనేక మంది అభ్యర్థులు నాణ్యమైన కోచింగ్ తీసుకుని సివిల్స్‌లో విజయాలు సాధిస్తున్నారు.

**సింగరేణి నుంచి అదనపు ఆర్థిక ప్రోత్సాహం**

సివిల్స్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే కాకుండా సింగరేణి సంస్థ కూడా కీలక సహకారం అందిస్తోంది. సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు ఒక్కొక్కరికి 1 లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేస్తోంది. ఈ చర్య యువతలో మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. గత ఏడాది ఆగస్టు 15 న హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మెయిన్స్‌కు ఎంపికైన 150 మంది అభ్యర్థులకు 1 లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**సివిల్స్‌లో తెలంగాణ యువత రాణించాలిద**

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు సివిల్ సర్వీసెస్‌లో ఎంపిక కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. అభ్యర్థులకు అవసరమైన అన్ని విధాలుగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మెయిన్స్‌కు ఎంపికైన వారితో పాటు ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులకు కూడా 1 లక్ష ఆర్థిక సహాయం అందించి ఢిల్లీలో వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరచడంలో బ్యూరోక్రసీ పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, సివిల్స్‌కు ఎంపికైన అధికారులు నిబద్ధతతో ప్రజలకు సేవలు అందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం సింగరేణి సంస్థ అనేక సామాజిక బాధ్యత కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విద్య, ఉపాధి అవకాశాల పెంపు కోసం కూడా సంస్థ తన వంతు కృషి చేస్తోంది. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి తోడుగా కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అభ్యర్థులకు సహకారం అందించడం విశేషంగా నిలుస్తోంది. సివిల్ సర్వీసెస్2024 ఫలితాల్లో తెలంగాణకు చెందిన పలువురు అభ్యర్థులు ప్రతిభ చాటారు. వీరిలో గుడ్ల స్నేహా (ర్యాంక్ 55, పెద్దపల్లి), తరుణ్ తేజ లట్ట (ర్యాంక్ 123, హనుమకొండ), బానోత్ లక్ష్మి రఘున (ర్యాంక్ 178, రంగారెడ్డి), వెంకటేష్ ప్రసాద్ సోన్ (ర్యాంక్ 358, మహబూబ్‌నగర్), మెరుగు కార్తీక్ (ర్యాంక్ 399, మెదక్), శ్రీతి రావలి (ర్యాంక్ 468, మెదక్), విక్రమ్ జెట్టి (ర్యాంక్ 472, హనుమకొండ), యశ్వంత్ ఎన్ (ర్యాంక్ 475, నల్లగొండ), విక్రమ్ సింహారెడ్డి (ర్యాంక్ 541, రంగారెడ్డి), ఆర్య్ అనిరెడ్డి (ర్యాంక్ 676, హనుమకొండ), విజయ్ సింహారెడ్డి (ర్యాంక్ 682, రంగారెడ్డి), అంగరాజు నవీన్ (ర్యాంక్ 715, సూర్యాపేట), పునాద రాహుల్ (ర్యాంక్ 748, జగిత్యాల), కుమ్మరి రాకేష్ కుమార్ (ర్యాంక్ 768, మెదక్), దైనందిని ప్రదీప్ కుమార్ (ర్యాంక్ 793, ములుగు), ఇన్నాత్ శ్రీదేవ్ హర్ష (ర్యాంక్ 823, రంగారెడ్డి), బానోతు భరత్ కుమార్ (ర్యాంక్ 900, జనగామ), ప్రత్యూష కట్టు (ర్యాంక్ 908, రంగారెడ్డి), జెటేందర్ నాయక్ (ర్యాంక్ 939, భూపాలపల్లి), ఓంకర్ శర్మ (ర్యాంక్ 951, మెదక్) ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, కోచింగ్ అవకాశాలు యువతకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది తెలంగాణ యువత సివిల్ సర్వీసెస్‌లో విజయాలు సాధించేలా ఈ పథకాన్ని మరింత విస్తరించనున్నట్లు స్పష్టం చేశారు .



# దండేపల్లిలో ప్రత్యేక వైద్య శిబిర

**దండేపల్లి,మార్చి9(దండేపల్లి):** జిల్లా కలెక్టర్ ఆదేశాలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్. అనిత మార్గదర్శకత్వంలో దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ రాజేశ్వర్ నాయక్, ప్రజా ప్రతినిధులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వైద్యాధికారి డా. సతీష్ ప్రారంభించారు. శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యులు మాతా–శిశు సంరక్షణ, జనరల్ మెడిసిన్, స్త్రీ సంబంధ వ్యాధులు, ఆర్థో, పిల్లల వైద్యం, కంటి–పంటి చికిత్సలు అందించారు. మొత్తం 152 మందికి వైద్య సేవలు అందించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా ఉచితంగా 72 రకాల పరీక్షలు, బీపీ–షుగర్ వంటి అసంక్రమిత వ్యాధుల పరీక్షలు, మాతా–శిశు సంరక్షణపై సూచనలు ఇచ్చారు. డెంగ్యూ, మలేరియా వంటి కీటక జనిత వ్యాధుల నివారణ, ఎండల సమయంలో వడదెబ్బ నుంచి జాగ్రత్తలపై ప్రజలకు అవగాహనకల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# తూముల నరేష్ తో ప్రజాజ్యోతి ముఖాముఖి!

**మంచిర్యాలరూరల్ మార్చి09(ప్రజాజ్యోతి)**

**14వ డివిజన్ కార్పొరేటర్**

**ప్రతినిధి:** కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు సాధించడం పై మీ స్పందన తెలపండి?

**కార్పొరేటర్:** ప్రజలు నాపై నమ్మకం ఉంచి అత్యధిక ఓట్లు వేసి డివిజన్ అభివృద్ధి బాధ్యత నాకుంచారు.

**ప్రతినిధి:** మీ 14 వ డివిజన్లో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ చేయించారు?

**కార్పొరేటర్ :** 35 ఇండ్లు శాంక్షన్ అయ్యాయి.రెండో విడతలో మరో 30శాంక్షన్ అయ్యేలా చర్యలు తీసుకుంటాను.

**ప్రతినిధి:** మీడివిజన్లో ప్రజలు అత్యధికంగా ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి?

**కార్పొరేటర్:** డివిజన్లో ముఖ్యంగా డ్రైనేజీ,రోడ్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను.

**ప్రతినిధి:** మేయర్ పదవి ఆశావహుల్లో మీరు ఒకరు మీస్పందన ఏంటి?

**కార్పొరేటర్:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయంతో పాటుగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నిర్ణయాలకు కట్టుబడి ఉంటాను.

**ప్రతినిధి:** మీడివిజన్లో వాటర్ సప్లైలో కొంత మేరకు ఇబ్బందులు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు?

**కార్పొరేటర్:** ప్రతి కాలనీలో మంచినీరు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

**ప్రతినిధి:** మీడివిజన్లోని నిరోద్యోగ యువతకు మీరు ఇచ్చే హామీ ఏంటి?

**కార్పొరేటర్:** కాంగ్రెస్ ప్రభుత్వం నుండి అందే సబ్సిడీ లోన్లను నిరుద్యోగ యువతతో పాటుగా మహిళలకు ఉపాధి కల్పించేలా ఒక ప్లాన్ అమలు

# రాష్ట్రస్థాయి కరాటేలో వెల్గనూర్ విద్యార్థుల 'పసిడి' గెలుపు

**ధర్మపురి పోటీల్లో సత్తా చాటిన ఎనిమిది మంది బాలికలు**

**-విజేతలను అభినందించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం**



**దండేపల్లి,మార్చి 09, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా ధర్మపురి వేదికగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కుంగ్ ఫు కరాటే ఛాంపియన్షిప్‌లో వెల్గనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలతో మెరిశారు. వివిధ విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎనిమిది మంది బాలికలు శృతి, సాయి ప్రణవి, అంజు శ్రీ, అనుదీప్తి, శ్రీ నిత్య, జాష్ణవి, శ్రీష్మ, అవంతిక వీరోచితంగా పోరాడి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

**ఘనంగా సన్మానం.**

విజయం సాధించి పాఠశాలకు తిరిగి వచ్చిన విద్యార్థినులకు సోమవారం స్థానిక పాఠశాలలో ఘన స్వాగతం పలికారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి రాజన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే సమగ్ర వ్యక్తిత్వం అలవడుతుందని పేర్కొన్నారు. కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవడం వల్ల బాలికల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆయన సూచించారు.

**శిక్షకుడికి ప్రశంసలు**

విద్యార్థినులను జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడంలో కరాటే శిక్షకుడు నాగార్జున్ కృషిని ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా కొనియాడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# మ్యాదరిపేటలో తీరని విషాదం







**విద్యుత్ షాక్‌తో ఇద్దరు కూలీల మృతి**

**దండేపల్లి, మార్చి 9(ప్రజాజ్యోతి):** విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన మ్యాదరిపేట గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే.. మాదాపూర్ గ్రామానికి చెందిన చల్లా లక్ష్మీనారాయణ (45), వెల్గనూర్ గ్రామానికి చెందిన చందనగిరి నాగరాజు (35) రోజువారీ కూలీ పనుల నిమిత్తం మ్యాదరిపేటలోని ఒక దుకాణానికి వెళ్లారు. అదే సమయంలో సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకుకు చెందిన వ్యక్తి ఒకరు వచ్చి.. బంకులో ఉన్న ఇనుప స్టాండ్‌ను పక్కనే ఉన్న తమ ఇంటికి తీసుకురావాలని వారిని పిలిచారు. ఆ కూలీలిద్దరూ కలిసి ఇనుప స్టాండ్‌ను మోసుకెళ్తుండగా, పైన తక్కువ ఎత్తులో వేలాడుతున్న 11 ఖిఎ విద్యుత్ తీగలను గమనించలేదు. స్టాండ్ ఎత్తుగా ఉండటంతో అది విద్యుత్ తీగలకు తగిలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఒకరు పూర్తిగా కాలిపోగా, మరొకరు అక్కడికక్కడే మరణించారు.

**కాపాడబోయి మరొకరికి గాయాలు**

ప్రమాదాన్ని గమనించిన కాసిపేట గ్రామానికి చెందిన నాగరాజు బావ గంగాధర్, టైర్ల సహాయంతో వారిని కాపాడేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఆయనకు కూడా విద్యుత్ షాక్ తగిలి చేతికి తీవ్ర గాయమైంది. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

**న్యాయం కోసం బంధువుల ఆందోళన:**

విషయం తెలిసిన వెంటనే మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకు దిగారు. తమకు న్యాయం జరిగే వరకు మృతదేహాలను కదిలించేది లేదని భీష్మించుకున్నారు. ఎస్సై తహసీనోద్దీన్ వారితో చర్చలు జరిపినప్పటికీ ఫలితం లేకపోవడంతో, లక్సెట్టిపేట సీఐ రమణమూర్తి అదనపు బలగాలతో అక్కడికి చేరుకున్నారు. బంక్ యజమాని వచ్చి తమకు న్యాయం చేయాలని, లేదంటే రాస్తారోకో చేస్తామని బాధితులు హెచ్చరించారు. చివరకు గ్రామాల పెద్దమనుషులు, పోలీసులు బంక్ యజమానితో మాట్లాడగా.. మృతుల కుటుంబాలకు తగిన న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. దీంతో పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

**చెల్లాచెదురైన కుటుంబాలు:**

మృతుడు నాగరాజుకు భార్య మౌనిక, ఏడాది వయసున్న కుమారుడు ఆర్షదీపక్ ఉన్నారు. ప్రస్తుతం అతని భార్య ఆరు నెలల గర్భవతి. మరో మృతుడు లక్ష్మీనారాయణకు భార్య నర్సవ్వ, పదో తరగతి చదువుతున్న కుమార్తె అక్షిత ఉన్నారు. సంపాదించే వ్యక్తులు మరణించడంతో ఆయా కుటుంబాల్లో పెను విషాదం నెలకొంది..



# చిన్న బెండారంలో ఆధ్యాత్మిక వాతావరణండ పులాజీ బాబా ధ్యాన కేంద్రం ఉత్సవాలు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 9 ప్రజా జ్యోతి :** శ్రీ శ్రీ శ్రీ పరమహంస సద్గురు పులాజీ బాబా ధ్యాన కేంద్రం 8వ వార్షికోత్సవం చిన్న బెండారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేశవ్ దాదా గారు హాజరై ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్యాన కేంద్రంలో ప్రత్యేక ప్రార్థనలు, భజనలు, ధ్యాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు సద్గురు పులాజీ బాబా ఆశీస్సులు పొందుతూ ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొన్నారు. కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో సాగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

# గ్రామ ప్రజల సమస్యపై స్పందించిన ఉప సర్పంచ్ లాహుకుమార్



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 9 ప్రజా జ్యోతి :** గ్రామంలో రోడ్డు పై గుంత ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న గ్రామ ఉప సర్పంచ్ లాహుకుమార్ వెంటనే స్పందించారు. సమస్యను గుర్తించిన వెంటనే ఇసుకను తెప్పించి రోడ్డులో ఉన్న గుంతను పూడ్చే చర్యలు చేపట్టారు. ఈ చర్యతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభంగా మారాయి. ప్రజల సమస్యను వెంటనే గుర్తించి పరిష్కారం చూపిన ఉప సర్పంచ్ లాహుకుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సౌకర్యం కోసం ఎప్పటికప్పుడు స్పందిస్తూ సేవలు అందిస్తున్నారని గ్రామ పెద్దలు తెలిపారు.

# సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



**జన్నారం,మార్చ్9(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సోమవారం రోజున హెడ్ కానిస్టేబుల్ లింగన్న, దేవన్న సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సైబర్ నేరాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని, అనుమానితులు కాల్ చేస్తే బ్యాంక్ వివరాలు, తదితర వాటిని తెలియజేయవద్దని అన్నారు. ఫోన్ లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీయం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు . సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. 1930కు ఫిర్యాదు చేస్తే 24 గంటల్లో డబ్బులు రికవరీ అవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో హోంగార్డులు నీలయ్య,వెంకటేష్ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు, విద్యార్థుల్లో సైబర్ భద్రతపై చైతన్యం

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



**మంచిర్యాల, 9, మార్చి (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు, విద్యార్థుల్లో సైబర్ భద్రతపై అవగాహన కల్పించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి శిఖా గోయల్ ఆదేశాల మేరకు, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ డి. వెంకట రంగారెడ్డి, ఇన్‌స్పెక్టర్ జె. కృష్ణమూర్తి, కమిషనరేట్ సైబర్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్ నాగపూరి శ్రీనివాస్ తదితర సైబర్ క్రైమ్ సిబ్బంది గవర్నమెంట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీతో పాటు సింగరేణి మెడికల్ కాలేజీలో మహిళలు, విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ మోసాల గురించి వివరించి, ఇటీవల ఎక్కువగా జరుగుతున్న ఆన్లైన్ గేమ్స్, ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్లు, లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్, మల్టీ లెవెల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, ఫెడెక్స్ కొరియర్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఓఎల్ఎక్స్ మోసాల గురించి ప్రజలకు వివరించారు. సులభంగా డబ్బులు వస్తాయని చెప్పే యాప్స్ లేదా వెబ్‌సైట్లను నమ్మి పెట్టుబడులు పెట్టకూడదని, అదేవిధంగా మ్యాట్రిమోని యల్ వెబ్‌సైట్లు లేదా ఇతర మార్గాల ద్వారా పరిచయ మయ్యే అపరిచిత వ్యక్తుల కాల్స్, సందేశాలను నమ్మి మోసపోకూడదని హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లోని సైబర్ వారియర్స్ కూడా మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా మోసాలు జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జె. కృష్ణమూర్తి తెలిపారు.

# కన్నాల గ్రామంలో శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో మహా అన్నదాన కార్యక్రమం



**మంచిర్యాల, 9, మార్చి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నాల గ్రామంలో ఉన్న స్వయంభూ శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయం సోమవారం పర్వదినం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. మూడు కొండల మధ్య వెలసిన ఈ పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి మున్సిపల్ పట్టణంలోని 3వ వార్డు నుంచి ఎన్నికైన నూతన కౌన్సిలర్ శ్రీమతి బెద్దల సౌజన్య విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదం వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వామివారి దర్శనానికి వచ్చిన వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. మూడు కొండల మధ్య స్వయంభూ రూపంలో వెలసిన ముక్కంటి పరమశివుడైన శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయం ప్రత్యేకతను సంతరించుకుంది. ఆలయంలో నిరంతరం ఉబికి వచ్చే "బుగ్గ" నీటి ధార ఈ క్షేత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సోమవారం పర్వదినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారి దర్శనం చేసుకుని, అనంతరం నిర్వహించిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులు "అన్నదాత సుఖీభవ" అంటూ నిర్వాహకులకు ఆశీస్సులు అందజేశారు. సమాజ సేవలో భాగంగా భక్తుల సౌకర్యార్థం ఇలాంటి పుణ్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కౌన్సిలర్ బెద్దల సౌజన్య విజయ్ కుమార్ మాట్లాడుతూ, సమాజ సేవలో భాగంగా భక్తులకు ఉపయోగపడే కార్యక్రమాల ను మరింతగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమం భక్తుల ప్రశంసలను అందుకుంది.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు పటిష్ట చర్యలు: కలెక్టర్ కె. హరిత



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 9, ప్రజా జ్యోతి :** జిల్లా కేంద్రం: ఎన్నికలలో ఉపయోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రంగా ఉంచడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటు న్నామని జిల్లా కలెక్టర్ కె. హరిత సోమవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఈ.వి.ఎం. గోదాం అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం. డేవిడ్ మరియు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించారు. కలెక్టర్ ప్రకారం, గోదాం వద్ద 24 గంటలపాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారు మరియు 24 గంటల పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు శ్యాంలాల్, ముసాఫిర్ హుస్సేన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పాఠశాలకు మధ్యాహ్నం 3 గంటలకే తాళం: గ్రామస్థుల ఆగ్రహం

ఉపాధ్యాయుల సమయ ఉల్లంఘన: విద్యార్థుల చదువు దెబ్బ

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 9 ప్రజా జ్యోతి :** వాంకిడి మండలం, ఖమన గ్రామం: పాటగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల వ్యవహారంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, పాఠశాల అధికారిక సమయం ముగియకముందే మధ్యాహ్నం 3 గంటలకే తాళం వేసి ఉపాధ్యాయులు వెళ్లిపోతున్నారని ఆరోపించారు. గ్రామస్థుల అభిప్రాయం ప్రకారం, సమయం ముగియకముందే పాఠశాల తాళం వేయడం వల్ల విద్యార్థుల చదువుపై ప్రతికూల ప్రభావం పడుతోంది. చిన్నారులు పూర్తి పాఠశాల సమయం పూర్తి చేయకముందే ఇంటికి వెళ్లాల్సి రావడం, విద్యలో లోపాలు ఏర్పడటం ప్రధాన సమస్యగా పేర్కొన్నారు. వారిని పక్కన పెట్టి ప్రభుత్వం విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ, ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమని గ్రామస్థులు అన్నారు. సంబంధిత విద్యాశాఖ అధికారుల ద్వారా పాఠశాలలో పరిస్థితులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులు పూర్తి సమయ హాజరు ఇచ్చి విధులను నిర్వర్తించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

# కళాజాత ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యవంతులుగా చేయాలి: కలెక్టర్ కె. హరిత

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 9, ప్రజా జ్యోతి :** జిల్లా కేంద్రం: జిల్లాలో కుష్ఠు, బోద వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కళాజాత ప్రదర్శనలను వినియోగించాలంటూ కలెక్టర్ కె. హరిత సోమవారం స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులతో ప్రదర్శన రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె. సీతారాం, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి బానోత్ దత్తారావు కూడా పాల్గొన్నారు. కలెక్టర్ జెండా ఊపి కార్యక్రమానికి ఓఫిషల్మెంటే ప్రారంభం ఇచ్చారు. కళాజాత ప్రదర్శనల ద్వారా ప్రజలకు కుష్ఠు, బోద వ్యాధుల వ్యాప్తి, నివారణ మరియు జాగ్రత్తలపై అవగాహన కల్పించి, వారిని చైతన్యవంతులుగా చేయడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కోఆర్డినేటర్ శ్యాంలాల్, వైద్య సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# డిమాండ్ ఉన్న పంటలే సాగు చేయండి.. అధిక లాభాలు పొందండి



**దండేపల్లి, మార్చి 9( ప్రజాజ్యోతి):** దండేపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం 'ఆత్మ' ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, రసాయన ఎరువుల వల్ల కలిగే నష్టాలపై సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ కృష్ణ రైతులకు వివరించారు. ఈ సందర్భంగా కృష్ణ గ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో రైతులు తక్కువ ఖర్చుతో జీవామృతాన్ని ఎలా తయారు చేసుకోవాలి, దానిని పంటలకు ఏ విధంగా వినియోగించాలనే అంశాలపై ప్రాక్టికల్గా వివరించారు. రసాయన వ్యవసాయం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా, పండించిన ఆహారం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**సబ్సిడీపై డ్రోన్లు - యంత్ర పరికరాలు**

వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను జోడించాలనే ఉద్దేశంతో, వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద లభించే రాయితీల గురించి వివరించారు.డ్రోన్ల వినియోగం, వాటిపై లభించే సబ్సిడీ. ఇతర ఆధునిక యంత్ర పరికరాల కోసం దరఖాస్తు చేసుకునే విధానం.సబ్సిడీ పొందేందుకు రైతులు అనుసరించాల్సిన మార్గదర్శకాలు.మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలే లాభదాయకమని చెప్పారు. రానున్న వర్షాకాలం, యాసంగి సీజన్లలో రైతులు పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, మార్కెట్లో మంచి ధర పలికే పంట రకాలను ఎంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ సూచించారు. ఏ రకమైన విత్తనాలు వేస్తే అధిక దిగుబడితో పాటు లాభాలు వస్తాయో రైతులకు సవివరంగా తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో దండేపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, మ్యాదరిపేట ఏఈఓ రాజ్ కుమార్, తాళ్లపేట ఏఈఓ శ్రీకన్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాన్యవర్ కాన్షిరాం స్ఫూర్తితో బహుజనులకు రాజకీయ అధికారం



**మంచిర్యాల, 9, మార్చి (ప్రజా జ్యోతి):** బహుజనుల రాజకీయ సాధికారత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కాన్షిరాం రామ్ తన స్ఫూర్తి, పట్టుదలతో బహుజనులకు రాజకీయ అధికారాన్ని అందించారని బహుజన్ సమాజ్ పార్టీ జోన్ ఇంచార్జ్, పెద్దపల్లి పార్లమెంట్ వరికిల్ల మల్లేష్ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యవర్ కాన్షిరాం జయంతి సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలపై సన్నాహక సమావేశాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వరికిల్ల మల్లేష్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, కాన్షిరాం బహుజనుల హక్కుల కోసం నిరంతరం పోరాడి వారికి రాజకీయ అవకాశాలు కల్పించారని తెలిపారు. అలాగే కాన్షిరాం జయంతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని నర్సంపేట నియోజకవర్గంలో నిర్వహించనున్న ప్రధాన కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ సమావేశం లో బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కాదశి రవీందర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజ నర్సయ్య, బామ్సెఫ్ జిల్లా కన్వీనర్ శెట్టి శంకరయ్య, మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జిలు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, పెద్దపల్లి ఇన్‌చార్జ్ పేగ నరేష్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడు బోయిన్పల్లి సంతోష్ కుమార్, నాయకులు సిరికొండ బోస్, కుంటాల శ్రీనివాస్, గోలేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్




**,నస్పూర్,మార్చ్ 9, ప్రజా జ్యోతి :** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. సోమవారం నస్పూర్‌లోని సింగరేణి హైస్కూల్లో జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ముందుకు రావాలని, తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ టాలెంట్ టెస్టులో కేజీబీవీ పాఠశాలకు చెందిన టీ. హారిక ప్రథమ స్థానం, ఆక్స్ఫర్డ్ హైస్కూల్‌కు చెందిన నిహారిక, తీగల్ పహాడ్‌కు చెందిన దివ్య ద్వితీయ స్థానం. ఉజ్వల హై స్కూల్‌కు చెందిన శ్రీరామ్ తృతీయ స్థానం పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ జిల్లా కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ఎంఈఓ పద్మజ, నస్పూర్ ఏఎస్ఐ శకుంతల, ట్రస్మా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఉపేందర్, సింగరేణి స్కూల్ ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్ లు పాల్గొన్నారు.





# మహాలక్ష్మి మాన్ పవర్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీసెస్‌పై చర్యలు కోరుతూ సిపిఎం వినతి పత్రం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 9 ప్రజా జ్యోతి :** జిల్లా కేంద్రం: ఇరిగేషన్ శాఖలో 68 ఉద్యోగ అవకాశాలపై మహాలక్ష్మి మాన్ పవర్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీసెస్ ఇచ్చిన పత్రిక ప్రకటన లోపభూయిష్టంగా ఉందని సిపిఎం పార్టీ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ రోజు ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన ప్రకటనలో ప్రభుత్వ నియమాలు, జీత భత్యాలు, రిజర్వేషన్లు లేదా రోస్టర్ వంటి ముఖ్య సమాచారం అందించబడలేదని సిపిఎం పార్టీ పేర్కొంది. పార్టీ వర్గాల ప్రకారం, ప్రకటన విధానం నేరుగా నిరుద్యోగులను మోసపెట్టే విధంగా ఉండడం, అవినీతి సూచనలు కలిగి ఉండడం ప్రధాన సమస్య. అందువల్ల, జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల్, కార్తీక్, టికానంద్, మలశ్రీ తదితరులతో కలిసి జిల్లా కలెక్టరేట్ ఏఓ /కి వినతి పత్రం సమర్పించి, సదరు ఏజెన్సీపై పూర్తి స్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ ప్రకారం, ప్రభుత్వ నియమాలను ఉల్లంఘిస్తూ ఇచ్చిన ఈ ప్రకటన వల్ల జిల్లా నిరుద్యోగుల భవిష్యత్తు ప్రభావితం కావచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

# బొగ్గు మాజీ ఉద్యోగుల సమస్యపై ఢిల్లీ హైకోర్టులో విచారణ వాయిదా

**మంచిర్యాల, 9, మార్చి( ప్రజా జ్యోతి):** సింగరేణి సహా దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో పనిచేసి పదవీ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల సమస్యలకు సంబంధించిన కేసుపై ఢిల్లీ హై కోర్టులో విచారణ వాయిదా పడింది. మాజీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న ఫెడరేషన్ ఆఫ్ కోల్ ఇండస్ట్రీస్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తదితరులు దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు తాజాగా విచారణ నిర్వహించింది. ఈ కేసును రిట్ పిటిషన్ (సి)3118/2015గా నమోదు చేశారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది వాదనలు వినిపించేందుకు మరింత సమయం ఇవ్వాల్సిన అవసరం ఉన్నందున కోర్టు విచారణను వాయిదా వేసింది. జస్టిస్ సి.హరి శంకర్, జస్టిస్ ఓం ప్రకాష్ శుక్లా ధర్మాసనం ఈ కేసును పరిశీలించి, పిటిషనర్ల తరఫున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది సచిన్ పూరి కోర్టులో తన వాదనలు పూర్తి చేయడానికి అవకాశం కల్పించేందుకు కేసును 20,మార్చి 2026 న సప్లిమెంటరీ లిస్ట్‌లో మళ్లీ నమోదు చేయాలని ఆదేశించింది.బొగ్గు పరిశ్రమలకు చెందిన వేలాది మంది పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన ఆర్థిక, సేవా ప్రయోజనాల అంశాలపై ఈ కేసు దాఖలైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఉన్న సింగరేణి మాజీ ఉద్యోగులు ఈ కేసు పరిణామాలను ఆసక్తిగా గమనిస్తున్నారు. కేసు తదుపరి విచారణ ఈనెల 20 న జరగనుంది. అప్పటి వరకు ఈ అంశంపై తుది నిర్ణయం వెలువడే అవకాశం లేదని న్యాయ వర్గాలు అభిప్రాయపడ్డారు.



# సింగరేణి ఉద్యోగుల పెన్షన్ నిధిపై కీలక సమాచారం

**ఆర్టీఐ ద్వారా వెలుగులోకి వచ్చిన వివరాలు**




**మంచిర్యాల, మార్చి 9 (ప్రజా జ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ఉద్యోగుల పెన్షన్ నిధి చెల్లింపులకు సంబంధించిన కీలక వివరాలు ఆర్టీఐ ద్వారా వెలుగులోకి వచ్చాయి. కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్1998 కింద ఉద్యోగులు మరియు యాజమాన్యం చెల్లిస్తున్న వాటాలపై సమాచారం కోరుతూ దాఖలు చేసిన ఆర్టీఐకు సింగరేణి సంస్థ స్పందించింది. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి డి. సాంబశివరావు ఆర్టీఐ చట్టం2005 కింద కోరిన సమాచారానికి స్పందిస్తూ సింగరేణి సంస్థ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగం ఫిబ్రవరి 26, 2026న అధికారిక సమాధానం ఇచ్చింది. ఆ సమాధానంలో 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్1998 నిధికి ఉద్యోగులు మరియు యాజమాన్యం కలిసి భారీ మొత్తాన్ని జమ చేసినట్లు వెల్లడించింది. అందులో పేర్కొన్న వివరాల ప్రకారం సింగరేణి ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల విషయంలో యాజమాన్యం రూ. 27.59 కోట్లు, ఉద్యోగులు కూడా అదే మొత్తంగా రూ. 27.59 కోట్లు చెల్లించగా మొత్తం రూ. 55.19 కోట్లు పెన్షన్ నిధికి జమయ్యాయి. అదేవిధంగా నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్ (ఎన్‌సీడబ్ల్యూఏ) పరిధిలో ఉన్న కార్మికుల విషయంలో యాజమాన్యం రూ. 213.45 కోట్లు, కార్మికులు కూడా రూ. 213.45 కోట్లు చెల్లించగా మొత్తం రూ. 426.89 కోట్లు పెన్షన్ నిధికి జమ చేసినట్లు సంస్థ వెల్లడించింది. ఈ రెండు వర్గాల మొత్తాన్ని కలిపితే 202425 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 482.08 కోట్లు కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్1998 నిధికి జమ అయినట్లు సింగరేణి సంస్థ తెలిపింది. అయితే 1998 సంవత్సరం నుండి ఉద్యోగుల జీతాల నుండి ప్రతి నెలా ఎంత మొత్తాన్ని కోత విధిస్తున్నారనే వివరాలు ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగానికి సంబంధం లేదని, ఆ సమాచారం కోసం సంబంధిత విభాగాన్ని సంప్రదించాలని సంస్థ తన సమాధానంలో పేర్కొంది. ఇక కంపెనీ వార్షిక లాభాల్లో 40 శాతం మొత్తాన్ని కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్1998 నిధికి మళ్లించాలనే అంశంపై ఎలాంటి సమాచారం కోరలేదని కూడా సింగరేణి సంస్థ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సింగరేణి ఉద్యోగుల పెన్షన్ నిధుల చెల్లింపులపై మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు కార్మిక సంఘాలు, ఉద్యోగులు ఆసక్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**పెన్షన్ ఫండ్‌కు లాభాల వాటా అవసరం**

ఈ సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ, కోల్ ఇండియా లిమిటెడ్ మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యాజమాన్యాలు తమ వార్షిక లాభాల్లో కొంత శాతం పెన్షన్ ఫండ్‌కు జమ చేసినప్పుడే పెన్షన్ నిధి స్థిరత్వం కొనసాగుతుందని అభిప్రాయపడ్డారు. కేవలం ఉద్యోగుల వేతనాల నుండి కోతలు వేయడం మరియు అదే మొత్తాన్ని యాజమాన్యం చెల్లించడం ద్వారా పెన్షన్ పెరగదని వారు పేర్కొన్నారు.

# మహిళా హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు రక్షణ చట్టాలు అమలు చేయాలి





**అంతర్జాతీయ శ్రామిక దినోత్సవ సదస్సులో ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**

**మార్చి 9, సిర్పూర్ (టి) నియోజకవర్గం.ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యనీ మండలం ఉల్లిపిట్ట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సులో డివైఎఫ్ఐ, ఏఐడిడబ్ల్యుఏ, టిఏజి ఎస్,పిఎన్ఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి దుర్గం అనిత తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షురాలు కోరంగే మాలశ్రీ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్,గొడిసెల కార్తీక్, ప్రజానాట్యమండలి జిల్లా కోశాధికారి ఆర్ మహేష్, మాజీ ఎంపిటిసి పార్వతి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి 1908 సంవత్సరంలో ఏర్పడిందని అన్నారు. కార్మిక ఉద్యమం నుండి పుట్టింది అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఇప్పటికీ ప్రపంచంలో 109 దేశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. క్లరాజెన్ అనే మహిళ అంతర్జా తీయ మహిళా దినోత్సవం జరపాలని కోరారని అన్నారు. తక్కువ పని దినం ఓటు హక్కు మెరుగైన జీతం మహిళలు రాజకీయం ఉద్యోగ ఉపాధి రంగాలలో ముందు ఉండాలి, తమ హక్కుల కోసం ఉద్యమిం చాలని సూచించారు. అంతే కాకుండా మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా రిజర్వేషన్లు అమలు చేయాలని వీటితోపాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించాలని మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలను సూచిం చారు. అనంతరం అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించి మహిళ లతో కేక్ కట్ చేయించారు. మహిళ మణులను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఒక్కు బాయ్ , హేమలత, శైలజ లీలావతి, అనిత, భాగ్య విజయలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## హెచ్పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి : కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 9 ప్రజా జ్యోతి :** గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణకు 914 సంవత్సరాల బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలన్నారు జిల్లా కలెక్టర్ కె.హరిత. సోమవారం జిల్లా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్ మరియు డీఎంహెచ్‌వో సీతారాం ఆధ్వర్యంలో హెచ్పీవీ వ్యాక్సిన్ ప్రారంభోత్సవం నిర్వహించగా, కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఆయన, “వ్యాక్సిన్ పట్ల ఎటువంటి అపోహలు వద్దు. బాలికలు తప్పనిసరిగా వ్యాక్సిన్ తీసుకుంటే గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి” అని అన్నారు. కలెక్టర్ తెలిపారు, జిల్లా స్థాయి అన్ని ఆసుపత్రులలో వ్యాక్సిన్ అందించబడుతోంది. ప్రజలు దీన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా, ఆసుపత్రి సూపరింటెండెంట్ కలెక్టర్ దృష్టికి తీసుకురగగా, టి.హబ్ మేనేజర్ విదులు గైర్హాజరు కావడం నిర్లక్ష్యం కింద అతన్ని విధుల నుండి సస్పెండ్ చేయాలని ఆదేశించారు.

## క్షయ నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు.

**జన్నారం,మార్చ్9(ప్రజాజ్యోతి):** క్షయ నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాళ్ళు డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ లక్ష్మి లు అన్నారు. జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఉచిత వైద్య శిబిరంలో 52 మందికి ఎక్సరే, పదిమందికి థెమడ పరీక్షలు, 50 మందికి హెచ్ఐవి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ ఎస్.టి.ఎస్ సురేష్, ఎక్రే టెక్నీషియన్ ప్రవీణ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## కోహినూర్ (కే) లోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మార్చి 9, సిర్పూర్(టి): నియోజకవర్గం ప్రజాజ్యోతి:** సిర్పూర్ యు మండలం కోహినూర్ (కె)లోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, సమ్మక్కసారక్క, రాణి రుద్రమాదేవి, ఝాన్సీ రాణి లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు వంటి మహనీయ మహిళలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువులో రాణించి కుటుంబం,సమాజ అభివృద్ధికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో గొప్ప మేధావులలో చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఉన్నత స్థాయికి చేరుకున్నారని ఆమె గుర్తుచేశారు. ఈ దకార్యక్రమంలో డిప్యూటి వార్డెన్ భాగ్య లక్ష్మి,పిడి కనక వెంకటేశ్వర రావు, ఉపాధ్యాయులు శశికళ,ధన్ లాల్,నాయకులు తిరుపతి, అబ్దుల్లా,శ్రీధర్,దత్తు,గోవింద్, తదితరులు హాజరయ్యారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నిరుపేదల రెండు పడక గదల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి కలెక్టర్ కె.హరిత



**మార్చి9,సిర్పూర్(టి):నియోజక వర్గం.ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నిరుపేదల సంక్షేమంలో భాగంగా రెండు పడక గదుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండలం బారిగాం గ్రామంలో నిర్మిస్తున్న రెండు పడక గదల ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే.హరిత మాట్లాడుతూ రెండు పడకగదుల నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరగా పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పూర్తి అయిన ఇండ్లలో విద్యుత్ సౌకర్యం, చిన్న పనులు, వీధి దీపాలు, త్రాగునీరు, మురుగు కాలువలు, అంతర్గత రహదారుల పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మొత్తం మంజూరైన 480 ఇండ్లకు 192 ఇండ్లు బేస్మెంట్ దశలో ఉండటానికి గల కారణాలను గృహ నిర్మాణ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన 288 ఇండ్లు తుది దశలో ఉన్నందున పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. దఅనంతరం కాగజ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం అవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సిద్ధం చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు సబ్జెక్టులపై విద్యార్థులకు గల అనుమానాలను నివృత్తి చేస్తూ పరీక్షలు అంటే భయం లేకుండా చేయాలని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు సులభంగా జీర్ణమయ్యే ఆహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి.డి. ప్రకాష్ రావు, తహసిల్దార్ మధుకర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెజ్జూర్ మండల్ మర్తడి గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్



**మార్చు 9,సిర్పూర్ (టి) నియోజకవర్గం.ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిరిపూర్ టి నియోజకవర్గంలోని బెజ్జూర్ మండలం మార్తడి గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో ఐక్యత, క్రమశిక్షణ మరియు ఆరోగ్యకరమైన పోటీ భావం పెంపొందుతుందని తెలిపారు. గ్రామ యువత ఇలాంటి క్రీడా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగ సత్యనారా యణ,మండల అధ్యక్షులు సారయ్య,మర్తడి గ్రామసర్పంచ్ మల్లేష్,ఉప సర్పంచ్ శ్రీనివాస్, మండల నాయకులు, గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘోరరోడ్డు ప్రమాదంలో లారీడ్రైవర్ మృతి




**నస్పూర్ మార్చి09(ప్రజాజ్యోతి):** మంచిర్యాల నగరంలోని సి.సి.సి నస్పూర్‌లో సింగపూర్ ప్లాట్స్ సమీపంలో ఉన్న నేషనల్ హైవే363 రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం 11 గంటల 15 నిముషాల సమయంలో నేషనల్ హైవే సిబ్బంది తగిన రోడ్డు భద్రతా చర్యలు పాటిస్తూ హెచ్చరిక సైన్ బోర్డులు ఏర్పాటు చేసి,వాటర్ ట్యాంకర్ లారీ ద్వారా రోడ్డుమధ్యలో ఉన్న చెట్లకు నీరు పోస్తుండగా ఈఘటన జరిగింది. బెల్లంపల్లి నుంచి శ్రీరాంపూర్ వైపు అతివేగంగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్ లారీ,ముందు జరుగుతున్న పనులను గమనించకుండా వాటర్ ట్యాంకర్ లారీని వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఆకస్మాత్తు ఘటనతో వాటర్ ట్యాంకర్ లారీ రోడ్డుకు ప్రక్కకు వెళ్లి పడిపోయింది. ప్రమాద తీవ్రతకు ఆయిల్ ట్యాంకర్ లారీ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు కాగా,లారీ డ్రైవర్‌కు తీవ్ర రక్తగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి వివరాలు పరిశీలించగా మహారాష్ట్రకు చెందిన అర్జునాబాద్ రుప్నావార్ గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై వాటర్ ట్యాంకర్ లారీ డ్రైవర్ అజ్మీరా శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రోడ్డు మరమ్మతులు జరుగుతున్న ప్రాంతాలలో వాహనదారులు తప్పనిసరిగా వేగం తగ్గించి జాగ్రత్తగా ప్రయాణించాలనే సూచనల ఏర్పాటు దిశగా అధికారులు ముందుకు సాగాలి అని నిపుణులు పేర్కొంటున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఊషేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ వెంకన్న



**మార్చ్ 9,సిర్పూర్ టి నియోజకవర్గం ప్రజాజ్యోతి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఉషేగామ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సీ)లో సోమవారం స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం వైద్యాధికారి వెంకన్న ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు కలిసి ఆసుపత్రి పరిసరాలను శుభ్రపరిచి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చారు. ఆసుపత్రి ప్రాంగణంలో చెత్తను తొలగించి, రోగులు మరియు సందర్శకులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వెంకన్న మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలలో పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు స్వచ్ఛత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ హెచ్ఇఓ రమేష్, ఎమ్ఎల్ హెచ్పిలు హీనా ఆఫ్రిన్,రమ్య,హెల్త్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఎస్యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నల్ల రిబ్బన్ల ధరించి నిరసన చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు



**మార్చి 9, సిర్పూర్ (టి) నియోజకవర్గం ప్రజా జ్యోతి :** టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగులు నల్ల రిబ్బన్ ధరించి నిరసన కార్యక్రమాన్ని సోమవారం జైనూర్ మండలంలోని ఎంఆర్సి కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు మాట్లాడుతూ తమను తక్షణమే విద్యాశాఖలో విలీనం చేసి ప్రభుత్వ పే స్కేల్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ కుటుంబ పోషణ కూడా కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నేళ్లుగా సేవలు అందిస్తున్నప్పటికి స్థిరమైన వేతనం,ఉద్యోగ భద్రత లేకుండా పనిచేయడం బాధాకరమని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం కనికరంతో స్పందించి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని ఈ సందర్భంగా గట్టిగా డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పవార్ తుకారాం,జాదవ్ తుకారాం,పెందోర్ గంగు, అర్క కృష్ణ,విమల,రాజమ్మ, మల్లవ,రవీందర్, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా పలు అవార్డులు సాధించిన మార్లవాయి గ్రామ సర్పంచ్

**మార్చి 9, సిర్పూర్ (టి) నియోజకవర్గం.ప్రజాజ్యోతి :** జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామపంచాయతీ సర్పంచ్ కనక ప్రతిభకు ఢిల్లీలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం లభించింది. గ్రామ అభివృద్ధిలో చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది. మార్చి 8 నుంచి 11 వరకు జరిగే ఈ కార్యక్రమాలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. మహిళా సాధికారతపై చర్చలు, అవగాహన కార్యక్రమాలు మరియు ఉత్తమ సేవలు అందించిన మహిళలకు సన్మానాలు నిర్వహించనున్నారు. సర్పంచ్ కనక ప్రతిభ నాయకత్వంలో మార్లవాయి గ్రామపంచాయతీ పలు అవార్డులు సాధించి ఉత్తమ గ్రామపంచాయతీగా గుర్తింపు పొందింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆమె నేడు మధ్యాహ్నం 3 గంటలకు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ఢిల్లీకి బయలుదేరనున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి





**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 9 ,( ప్రజాజ్యోతి ):** ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్లకు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రతిష్టంగా అమలుపరచాలని పేర్కొన్నారు. త్వరలోనే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవ్వనున్నందున, మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థలకు వెళ్లి, విద్యార్థులతో మాట్లాడి వారికి సూచనలు చేయాలని తెలిపారు. ఈప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ నిర్మల్ జిల్లాకు ప్రశంస

**"విశాఖ "సెమినార్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**ఖానాపూర్ నియోజకవర్గం గిరిజన పెంబి బ్లాకు ప్రగతిపై సెమినార్ వేదికగా ప్రసంగం**

**ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషితో**

**పెంబి గిరిజన మండల ప్రగతి సాధ్యమైందని వెల్లడించిన కలెక్టర్ అభిలాష అభినవ్**

**ఖానాపూర్ మార్చ్ 9 (ప్రజా జ్యోతి) :** నీతి అయోగ్ లో నిర్మల్ జిల్లాకు సముచిత స్థానంతో పాటు ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలోని పెంబి నీతి అయోగ్ బ్లాక్ కు అరుదైన స్థానం లభించి ప్రగతిని కొనియాడం సంతోషకరంగా ఉందని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం వేదికగా, సోమవారం జరిగిన నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాకు కార్యక్రమం కింద పెంబి మండలంలో చేపట్టిన ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, తదితర మౌళిక సదుపాయాల కల్పనలో చేసిన కృషి, తద్వారా సాధించిన ప్రగతి వివరాలు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పెంబి అభివృద్ధిలో ఎదురైన సవాళ్లు, చేపట్టి చర్యలు సెమినార్ లో వెల్లడించారు. ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, మహిళలు, గర్భిణుల్లో రక్తహీనత, పోషకాహార లోపాల నివారణ, రోగాల నిర్ధారణ, నివారణ, భూసార పరీక్షల నిర్వహణ, అక్షరాస్యత, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపు, మౌళిక సదుపాయాల మెరుగు, తదితర అంశాల్లో అద్భుత ప్రగతి సాధించినట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ వివరించారు. లిపెంబి మండల ప్రజల అధికారుల సమిష్టి కృషి వల్లే ప్రగతి ప్రశంస స్థాయికి ఎంపిక విశాఖ పట్నం వేదికపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆనందంతోమాట్లాడుతూ స్థానిక ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషివల్ల పెంబి బ్లాకు ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ గా పయనించిందని సంతోషం వ్యక్తం చేశారు.కాగా పెంబి బ్లాకులో చేపట్టిన కార్యక్రమాలకు గాను, నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ కు నిర్మల్ జిల్లా ఎంపికయ్యింది.



తెలంగాణ నుంచి కేవలం రెండు జిల్లాలు మాత్రమే ఎంపికవ్వడం మన జిల్లాకు గర్వకారణం. పెంబి బ్లాకు విజయ ఖ్యాతి మరోసారి చాటిచెప్పేందుకు ఈ నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ వేదికయ్యింది. పెంబి బ్లాక్ అభివృద్ధిలో పాలుపంచుకున్న అధికారులకు, ప్రజలకు మరొకసారి కలెక్టర్ అభిలాష అభినవ్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

**నిర్మల్ జిల్లా ఎంపిక హర్షణీయం**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు జిల్లాల ఎంపికలో నిర్మల్ జిల్లా ఎంపిక కావడం అందులో ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలోని అధిక శాతం గిరిజనులు గల, పెంబి,బ్లాక్ ప్రగతి సాధించడం ఆనందంగా ఉందని కలెక్టర్ అన్నారు






## ఖానాపూర్ మండలంలోని ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

**ఖానాపూర్ మార్చ్ 9 ( ప్రజా జ్యోతి ):** ఇటీవల జరిగిన సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో గెలుపొందిన వారికి ఆయా మండలాలకు చెందిన సర్పంచ్లకు విడతలు విడుతలుగా నిర్మల్ జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహించారు అనంతరం ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శిక్షణ తరగతులను ఆయా మండలంలోని ఆయా మండల ప్రజా పరిషత్ లో శిక్షణ తరగతులు నిర్వహించ తలపెట్టిన ప్రజా ప్రభుత్వం మేరకు ఖానాపూర్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన ఉపసర్పంచులు వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జీవరత్నం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి రమాకాంత్ మండల పరిషత్ అధికారి రత్నాకర్ రావు శిక్షణ నిర్వాహకులు కే శ్రావణ్ కుమార్ బి సునీల్ కుమార్ పి కిరణ్ కుమార్ లతోపాటు మండలానికి చెందిన ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ -ఎమ్మెల్యే

**-దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**



**నేరడిగొండ మార్చి 09 ( ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండల కేంద్రంలో నాఫెడ్ వారిచే తెలంగాణ మార్కుఫెడ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ సొసైటీ ఆవరణ యందు నూతనంగా ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతును సన్మానించారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, పీఏసీఎస్ చైర్మన్ కిషోర్, నానక్ సింగ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ జడ్పీటీసీ జహీర్, మాజీ సర్పంచ్ పెంట రమణ, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి,గొర్ల.రాజు యాదవ్ , ప్రతాప్, రాథోడ్ సురేందర్, సాబ్లే సంతోష్, సింగరపు నవీన్, ప్రాథమిక వ్యవసాయ సంఘం సీఈవో గోలి. స్వామి,తదితరులు ఉన్నారు.

## నల్ల బ్యాడ్జిలతో ఉపాధ్యాయుల నిరసన



**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ( టీఎస్ యుటిఎఫ్ ) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మొదటి దశలో భాగంగా అదిలాబాద్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి పాఠశాల ప్రాంగణంలో నిరాసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికాంత్ రెడ్డి, గణేష్, రాజన్న, హారిక, మరియు బోధ నేతర సిబ్బంది స్వప్న, రుతిక ఐక్యంగా పాల్గొని సంఘీభవనం తెలిపారు. వారు డిమాండ్ చేస్తూ ప్రభుత్వ దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సమ్మె కాలపు వేతనం మరియు పే స్కేల్ కల్పించాలని కోరారు.

# ప్రజల్లో ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనేలా అవగాహన పెంపొందించాలి

**అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 9 ,( ప్రజాజ్యోతి ):** ప్రకృతి వైపరీత్యాలు కలిగినప్పుడు ప్రజలు అప్రమత్తం అయ్యేలా అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.వర్షాకాలం, వరదల సమయంలో, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై ఎన్డిఆర్ఎఫ్ బృందాలు జిల్లాలో అవగాహన కల్పించనున్నాయి. ఎన్డిఆర్ఎఫ్ బృందాల అవగాహన కార్యక్రమాల నిర్వహణపై కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్మల్ పట్టణంతో పాటు, వరద ప్రభావిత మండలాలలో ముందస్తు సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా ఎన్డిఆర్ఎఫ్ బృందాల ద్వారా సామాజిక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రకృతి వైపరీత్యాల అనుభవాల దృష్ట్యా, వరదలు సంభవించే అవకాశం ఉన్న ప్రదేశాలలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ప్రకృతి వైపరీత్యాల పట్ల ముందస్తు అవగాహన కల్పిస్తే, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాల నుంచి బయటపడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలను, స్థానిక ప్రజా ప్రతినిధులను, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్డిఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్, లైజనింగ్ ఆఫీసర్ జగదీష్, జిల్లా అగ్నిమాపక అధికారి ప్రభాకర్, డి ఎం ఇండస్ట్రీస్ నరసింహా రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించిన న్యూ వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్



**సోన్, మార్చ్ 09(ప్రజా జ్యోతి ):** సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామం లోసోమవారం రోజున జాతీయ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ రాచకొండ సాగర్,కార్యదర్శి భూపాల్ రెడ్డి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు చేయూతనివ్వాలనే ఆశయంతో ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ జాబ్ కార్డును అందజేయడంతో పాటు ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 125 రోజుల పని దినాలను కల్పిస్తూ, రోజుకు 307 రూపాయల వేతనాన్ని ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా గ్రామాల్లో నర్సరీల పెంపకం, హార్టికల్చర్,పంట భూములను చదును చేయడం, పశువుల షెడ్లు,గొర్రెల షెడ్లు, మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు అనేక రకమైనటువంటి పథకాలను ప్రజలకు అందుతున్నాయని అంత్యోదయ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని,వీటిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించి ప్రతి ఒక్క కుటుంబం ఆనందంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పలువురు పాల్గొన్నారు.

# రైతులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదు

**మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పా ర్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రా మన్న**

**సాంగిడి లో రైతులనుంచి సంతకాల సేకరణ**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 9, (ప్రజా జ్యోతి):** రైతులకు అన్యాయం చేస్తే ఊ రుకునేది లేదని, అసెంబ్లీ ము ట్టడికి కూడా సిద్ధమవుతామ ని మాజీ మంత్రి జోగు రామ న్న ప్రభుత్వాన్ని హెచ్చ రించా రు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వలాభం కోసం పని చేయ కుండా రైతు సంక్షేమం కోసం పనిచేయాలని డిమాండ్ చేశా రు. సోమవారం బేల మండ లం సాంగిడి గ్రామంలో మాజీ మంత్రి జోగు రామన్న ప్రతి కు టుంబాన్ని కలుస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టా రు. రైతు కుటుంబాలు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను అ డిగి తెలుసుకుని, వారి ని అధై ర్య పడవద్దని భరోసా కల్పిం చారు. జోగు రామన్న మాట్లా డుతూ స్థానిక ఎంపీ, ఎమ్మె ల్యే రైతు సంక్షేమంపై చి త్తశు ద్ధి లేకుండా స్వలాభం కోసం పనిచేస్తున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం గత బిఆర్ఎ స్ ప్రభుత్వం యూరియా ఇ బ్బందులు లేకుండా చే సింద ని, కరోనా విపత్కర పరిస్థితు ల్లో సైతం రైతుల నుండి పంట కొనుగోలు చేసిందని అన్నారు. ప్రతి పంటను రైతుల వద్దకే వె ళ్లి పంట కొనుగోలు చేసిన ఘ నత బి ఆర్ఎస్ ప్రభుత్వా నిదే నని కొనియాడారు. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల్లో పంటను కొనేందుకు కూడా రైతుల ఇ బ్బందులు ఎదుర్కొంటు న్నార ని, ఇలాంటి తరుణంలో రై తాంగానికి బి ఆర్ఎస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటూ ఎం పీ, ఎమ్మెల్యేల ఇంటి ముట్టడి తోపాటు, బేల మండల జాతీ య రహదారి దిగ్బంధం, బోర జ్ జాతీయ రహదహరి దిగ్బం ధం, కలెక్టరేట్ ముట్టడి, ఇలా అనేక నిరసన, ఆందోళన కా ర్యక్రమాలను చేపట్టి రైతుల పంటను కొనేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరి గిం దని అన్నారు. రైతులు ఎప్పుడూ అధైర్య పడవద్దని, ఎల్లవే ళల బీఆర్ స్ పార్టీ రైతుల కు అండగా ఉంటూ ఉద్యమాలు చేపడుతుందని భరోసా క ల్పించారు. రైతులకు అందిస్తా నన్న రైతు బంధు ను ప్రభుత్వం విడుదల చేయకుంటే అసెంబ్లీ ముట్టడికి సైతం సిద్ధమవుతామని జోగు రామన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రౌతు మనోహర్, నారాయ ణ, ప్రహ్లాద్, గంభీర్, ప్రమోద్ రెడ్డి, సతీష్ పవర్, బాలచం దర్, విపిన్ కోడె, మంగేష్ టా క్రీ, కన్నాల మహేందర్ తదిత రులు పాల్గొన్నారు.





# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 9(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యచరణను సామర్థవంతంగా సమన్వయంతో విజయవంతం చేయాలని బోరోజ్ మండలం లేఖర్ వాడ గ్రామంలో సోమవారం పల్లె ప్రకృతి వనంలో ఉన్న చెత్తాచెదారాన్ని గ్రామ సర్పంచ్ చంద ప్రభాకర్, పంచాయతీ పరిశుద్ధ కార్మికుల తో శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, వార్డ్ సభ్యులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాసర లో బైక్ చోరి



**బాసర.మార్చి 9 (ప్రజాజ్యోతి):** బాసర మండలంలోని ఉప్పుకుంటగల్లీలో ఆదివారం రాత్రి పల్సర్ బైక్ దొంగతనానికి గురి అయింది. కుటుంబ సభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు,గ్రామానికి చెందిన పిల్లివార్ కిరణ్ ఇంటి ఆవరణ ముందు పల్సర్ ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేసి ఇంట్లోకి వెళ్ళాడు. సోమవారం వేకువజామున లేచి చూసేసరికి పల్సర్ బైక్ నెంబర్:TG18A9896 చోరీకి గురైనట్లు గుర్తించారు.బాధితుడు పోలీసులకు సమాచారం అందించాడు.పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు.కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.దొంగతనాల నివారణను అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై నవనీత్ రెడ్డి గ్రామస్తులను కోరారు.

# డాక్టర్ పట్టా అందుకున్న బాసర వాసి



**బాసర. మార్చి 9 (ప్రజా జ్యోతి):** బాసర చదువులమ్మ తల్లి క్షేత్రంలో మరో విద్యా కుసుమం వికసించింది గ్రామానికి చెందిన జంగం రమేష్ లావణ్య దంపతుల కూతురు జంగం హేమలత పిలిపిన్స్ దేశంలో ఎంబిబిఎస్ విద్యను అభ్యసించి సోమవారం పట్టాను అందుకుంది చిన్ననాటి నుండి ఎంతో పట్టుదలతో చదివి పట్టాను అందుకోవడం ఎంతో గర్వకారణమని గ్రామానికి మంచి పేరు తేవడంతో గ్రామస్తుల అభినందించారు ఆమె తండ్రి మాట్లాడుతూ ప్రజలకు సేవలు చేసే అదృష్టం తన కూతురు రావడంతో ఎంతో ఆనందంగా ఉందని పేద ప్రజలకు సేవ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు

# తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి



**ఖానాపూర్ మార్చి 9 (ప్రజా జ్యోతి ) :** రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మార్చు 11 బుధవారం 10.30 గంటలకు గాంధీభవన్, లో రాష్ట్ర ఆదివాసి ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగుతుందని నిర్మల్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు గోవింద్ ఒక ప్రకటనలో తెలిపారు రాష్ట్రంలో ఉన్న 621 మండలం, ప్రతి మండలం నుంచి 5 మంది ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తలను సమావేశం జరుగుతుంది ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చేసింది. అందులో హామీలు నెరవేర్చిన, ఇంకా ఇచ్చిన హామీలు గురించి జరగబోయే ఆదివాసి కాంగ్రెస్ సమావేశంలో చర్చించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ముఖ్యమంత్రి కి నివేదిక ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ విక్రాంత్ బూర్య (ఎమ్మెల్యే ) తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రివర్యులు అట్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రివర్యులు సీతక్క, ఆదివాసి ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర ఆదివాసి కార్పొరేషన్ చైర్మన్లు అతిథులుగాహాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ కమిటీ సభ్యుల, జిల్లా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్లు, మండల చైర్మన్లు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు

# ఆత్మహత్యా కు పాల్పడుతు న్న వ్యక్తిని కాపాడిన బోథ్ పోలీసులు

**మద్యానికి బానిసయ్యాడని, తండ్రి మందలించడంతో మ నస్థాపానికి గురైన వ్యక్తి**

**ధన్నూర్ బి ప్రాంతం లో ఆత్మ హత్య ప్రయత్నం**

**సమాచారం తెలుసుకున్న వెం టనే డయల్ 100 సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపిన బోథ్ సీఐ డి గురు స్వామి**

**నేటి జాబ్ మేళాలో పాల్గొని భవిష్యత్తు ప్రణాళికలు రచిం చాలని చైతన్య పరిచిన బోథ్ సీఐ**



**బోథ్, మార్చి 9, (ప్రజా జ్యోతి):** బోథ్ మండలం కనుగుట్ట గ్రామానికి చెందిన మంత్రి నరస య్య అనే వ్యక్తి తండ్రి ఇస్తారీ మందలించడంతో మనస్థా పా నికి గురై ధన్నూర్ బి గ్రామం వద్ద వీడియో కాల్ ద్వారా త ల్లిదండ్రులకు ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంటున్నాను తెలియజేయడంతో, సమా చారం తెలుసుకున్న బోథ్ సీఐ డి గురు స్వామి వెంటనే బాధి తుని సెల్ఫోన్ ఆధారంగా తన ఉన్న లొకేషన్ తెలుసుకొని డ యల్ 100 సిబ్బందిని సంఘ టన స్థలానికి పంపగా, ఆత్మ హత్య చేసుకుంటున్న బాధి తున్ని ఆపి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. ఈ సంద ర్భంగా సిఐ మాట్లాడుతూ ఉ జ్వల భవిష్యత్తు ఉన్నయు వ కులు మద్యానికి బానిస కాకూడదని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపా రు. నేడు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో పోలీసు హెడ్ క్వార్టర్ లో నిర్వహించనున్న జాబ్ మేళా లో పాల్గొని తన కు నచ్చిన ఉద్యోగాన్ని చేయ వలసిందిగా సూచించారు. దానికి కావలసిన తోడ్పాటు అం దిస్తానని హామీ ఇచ్చారు. ప్రాణ నష్టం కాకుండా కాపాడిన పోలీసులకు గ్రామస్తులు తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలి యజేశారు. ఈ విషయం తె లుసుకున్న జిల్లా పోలీసు అధికారి ప్రత్యేకంగా సిబ్బందిని అభినందించారు.

# పిప్రి లిఫ్ట్‌కు మహర్దశ



**బైంసా, మార్చి 9, (ప్రజా జ్యోతి):** ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మె ల్యే పవార్ రామరావ్ పటేల్ రైతంగానికి సాగునీరు అందిం చడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ముధోల్ ని యోజకవర్గం సస్యాశామలం కావాలన్నది అయన కల. అం దులో భాగంగా లిఫ్ట్ ఇరిగేషన్ లకు నిధులు, చెరువుల మర మ్మత్తులకు నిధులు ఇవ్వాల ని పలు మార్లు అసెంబ్లీ లో ప్ర స్థావించడం తో పాటు హైదరా బాద్ వెళ్ళినప్పుడల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రు ల ను కలవడం, ముఖ్య మం త్రి కి విన్నవించడం తో ఇక ని యోజకవర్గానికి ఇరిగేషన్ లో నిధుల వరద ప్రారంభమైంది. చెరువులు, లిఫ్ట్ ల పనులు ప్రారంభం కాగా పిప్రి లిఫ్ట్ కు 77 కోట్ల నిధులు విడుదల చేస్తూ సర్కార్ జి. వో. విడుద ల చేసింది. ఈ పనులు పూర్త యితే లోకేశ్వరం మండలం లోని పలు గ్రామాల్లో వేలాది ఎకరాల్లో సాగునీరు అంద నుంది. జి. వో విడుదల పట్ల రైతుల్లో హర్షం వ్యక్తం అవు తుంది. ఈ సందర్భంగా ప్రభు త్వానికి, మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి కి, ఇంచార్జి మంత్రి కి కృతజ్ఞతలు చెప్పారు.

# బీరవెల్లి గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పన

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 9 , ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి గ్రామంలో సోమవారం, సైబర్ నేరాలపై బ్యాంకు అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంచార వాహనం ఏర్పాటు చేసి, నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు, సైబర్ నేరాలపై అప్రమత్తత, బ్యాంకింగ్ వ్యవస్థతో ముడిపడి ఉన్న వివిధ రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. పలువురు అధికారులు మాట్లాడుతూ, ప్రజలంతా సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ నవీన్ కుమార్, గ్రామ సర్పంచ్ ఓబమ్మ, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# చామన పల్లిలో మహిళా శక్తి సంఘ భవనానికి భూమి పూజ

**లక్ష్మణ చాంద, మార్చ్ 9(ప్రజా జ్యోతి):** మండలంలోని చామనపల్లి గ్రామంలో సోమవారం రోజున డ్వాక్రా మహిళా శక్తి సంఘ భవనానికి ఈ జి ఎస్ ద్వారా 10 లక్షల రూపాయల నిధులతో డ్వాక్రా మహిళలు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐట్ల లక్ష్మీ సుదర్శన్, ఉప సర్పంచ్ గంగారెడ్డి, గ్రామ వీడీసీ సభ్యులు రాజారెడ్డి, కిరణ్ రెడ్డి, ఎన్టీ రాజేశ్వర్, బొట్టు రాజేశ్వర్, ఏపీఎం నారాయణరెడ్డి, సీసీలు సవిత, రేఖ, రవి, వివో లు నవీన్, స్వప్న, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏడవ వార్డులో మహిళా దినోత్సవం



**ఖానాపూర్ మార్చ్ 9(ప్రజా జ్యోతి ):** మహిళల పట్ల ప్రతి ఒక్కరూ గౌరభావంతో మెలగాలని ఏడవ వార్డు కౌన్సిలర్ నిమ్మల రమేష్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాలమెరకు పట్టణంలోని ఏడవ వార్డు పరిధిలో గల తన కార్యాలయ ఆవరణలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేశారు అనంతరం మహిళలకు మిఠాయిల పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రాజు ఐకెపిసిఓ స్రవంతి ఆర్పి వరలక్ష్మి నాయకులు నయీమ్, జూని వార్డు పరిధిలోని పలువురు మహిళలుతదితరులు పాల్గొన్నారు.

# సాధు సమ్మేళనం వేదాంత విజ్ఞాన మహాసభ

**నేరడిగొండ మార్చి 09(ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామంలో జరుగుతున్నటువంటి సాధువు సమ్మేళనం వేదాంత విజ్ఞాన మహాసభలో సోమవారం రోజు శివానంద భారతి స్వాముల వారితో పాటు విజయవాడకు చెందిన కమలనంద భారతి స్వాముల వారు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయం ఐక్యతకు ప్రత్యేకంగా నిర్వహించిన సకల హిందూ సమ్మేళనం విజయవంతంగా జరగాలని సమాజంలో శాంతి సౌహార్ధం,ధార్మిక విలువలు మరింత బలపడాలని ప్రతి ఒక్కరు కూడా మహాభారతం భగవద్గీత చదివి అహింసను వదలాలన్నారు చెడు వ్యసనాలు వదిలి ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈ యొక్క సాధు సమ్మేళనంలో సాధువులు సన్యాసులు, ఆధ్యాత్మిక గురువులు, శ్రీ శివానంద భారతి స్వాములవారు, శ్రీ మహేశ్వర నంద మహారాజ్ స్వాములవారు, శ్రీ ఆచార్య జ్ఞాన చైతన్య స్వాములవారు, శ్రీ బ్రహ్మానంద సరస్వతి స్వాముల వారు, శ్రీ విరజానంద తీర్థ స్వాములవారు, శ్రీ హరిప్రియ నంద మాతాజీ వారు, శ్రీ షీలానంద మాతాజీ వారు తదితరులు స్వామీజీలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

